
# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్**

**పెద్దేముల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు.రమేష్ కుమార్ అన్నారు. మండలపార్టీ అధ్యక్షులు హరీష్‌గౌడ్ అధ్వర్యంలో ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి యు,రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడుతూ దేశప్రజలందరికి కేంద్ర ప్రభుత్వం ద్వారానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తుచేశారు.దేశ భవిషత్తు, దేశ భద్రత బిజెపితోనే సాధ్యమని అన్నారు. బిజెపి సభ్యత్వాన్ని దేశంలో ఉన్న ప్రతిపౌరుడు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోనే తాండూరు నియోజకవర్గం నుంచి అత్యధికంగా సభ్యత్వ నమోదు చేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదానకార్యదర్శి క్రిష్ణముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, భూమే నర్సింహ, శంకర్, రవిందర్, సాయికుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.



## రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** రైలు కింద పడి ఓగుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్–బీబీనగర్ రైల్వేస్టేషన్ల మధ్య కెఎం 214/29 వద్ద రైలు పట్టాలపై మగమనిషి మృతదేహాం పడి ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు ఘనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాలు కల్గి ఉంటాడని, ఎత్తు 5.5 అడుగులు, చామనచాయ రంగు, గుండ్రని మొఖము, పచ్చబొట్లు, ఎడమచేతిపై తేలుబొమ్మ, కుడిచేతిపై గుడ్లగూబ బొమ్మలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. నలుపురంగు జీన్స్‌పాయింట్, నలుపు, తెలుపు గీతలు కల్గిన పుల్ చొక్కా దరించి ఉన్నాడని, కుడి చేతికి నల్లటి దారం, ఎర్రని పసుపు రంగు దారములు కట్టుకున్నాడని తెలిపారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సంబంధితులు సెల్: 8712658581, 87125 68516 కు సంప్రదించాలని పోలీసులు పేర్కొన్నారు.



బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

# కరాటేతో ఆత్మరక్షణ

**షాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** ఆత్మరక్షణకు కరాటే ఉపయోగపడుతుందని కరాటే మాస్టర్ నర్సింలు అన్నారు. ఆదివారం ఈగల్ కుంపు నేషనల్ కాంపటేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో షాబాద్ మండలం హోలిస్పిరిట్ పాఠశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈసందర్భంగా కరాట మాస్టర్ నర్సింలు మాట్లాడుతూ....ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లలో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేకంగా కరాటేను నేర్పిస్తున్నామని, కరాటే లాంటి యుద్ధవిద్యలతో శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు. పిల్లల ఆసక్తిని నేర్చుకునే విధానాన్ని బట్టి తదనుగుణంగా వారిని ప్రోత్సాహిస్తున్నామన్నారు.



# భారీ ఊరేగింపులతో గణనాధుల నిమజ్జనం

**భారీ బందోబస్తుతో వేడుకలు**
**పోటాపోటీగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు**
**బాలాపూర్ గణేశుని దర్శనం కోసం బారులుతీరిన భక్తులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనాల ఊరేగింపులతో పాటు ఆయా ప్రాంతాల్లోని గణనాధులను స్థానికంగా ఆయా ప్రాంతాల శివారు చెరువులు, కుంటలతో పాటు రాష్ట్ర రాజధాని నడిబొడ్డున హుస్సేన్ సాగర్‌లో గంగమ్మతల్లి ఒడికి చేర్చారు. కొన్ని ప్రాంతాల్లో ఐదు రోజులు, మరికొన్ని ప్రాంతాల్లో 9,11 రోజులు ఇలా వేర్వురుగా గణనాధులను బారీ ఎత్తున ఊరేగింపులతో, ఆటాపాటలతో డీజే సౌండ్‌లు, నృత్యాలతో గణేష్ మంఠపాల నిర్వాహకులు, కళాకారులు గణనాధులను చెరువులు, ప్రధాన సరస్సుల్లో నిమజ్జనం చేశారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ఇలా అనేక మున్సిపాలిటీలతో పాటు జిహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్, మీర్పేట్, సరూర్‌నగర్ ప్రాంతాల్లోని ప్రధాన గణనాధుల్లో రాష్ట్రం లోనే ఒక ప్రముఖ స్తానాన్ని ఏర్పాటు చేసుకున్న బాలాపూర్ గణనాధునికి స్థానిక గణేష్ ఉత్సవ కమిటీతో పాటు, రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రధాన నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాష్ట్ర నాయకులు ప్రతియేటా బాలాపూర్ గణనాధునిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నప్పటికి ఈ సంవత్సరం మాత్రం కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ సారి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు గణనాధునిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఇక బిజెపి రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్‌తో పాటు బిజెపి సీనియర్ నాయకులు బాలాపూర్ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు కూడా బాలాపూర్ గణనాధుడిని సందర్శించుకున్నారు. బాలాపూర్ గణనాధుడి ఊరేగింపు కూడా, ప్రభుత్వం, రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు, అడిషనల్ సీపీలు, అదనపు పోలీసులతో పాటు మహేశ్వరం డిసిపి సునితారెడ్డి, ఏసీపీలు ప్రత్యేక బందోబస్తుతో పాటు ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తగా బాలాపూర్, పరిసర ప్రాంతాల్లోని గణేస్ మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సారి రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమీషనర్లు అవినాష్ మహంతి, సుధీర్‌బాబులు ఈ రెండు పోలీస్ కమీషరేట్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా మండపాల నిర్వహకులతో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇక గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గణనాధులను ఆయా చెరువులు, సరస్సుల్లోకి అనుకున్న సమయానికి ముందుగానే తరలించడంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రీళ్లు వారం పదిరోజులుగా పోలీసులు రాత్రి,ఉదయం వేళల్లో ప్రత్యేకంగా నిఘా బృందాలను కూడా ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శంషాబాద్, తుక్కుగూడ, మంకల్, జల్‌పల్లి, నార్సింగ్ ఈ ప్రాంతాల్లో మరింత నిఘా ఏర్పాటు చేశారు.



కన్హశాంతి వనంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

# కన్హశాంతి వనంలో మొక్క నాటిన మంత్రి జూపల్లి

**నందిగామ సెప్టెంబరు 22 ప్రభాతవార్త** నందిగామ మండలం చేగూరు కన్హశాంతి వనంలో ఇంటర్నేషనల్ యూత్ కైండ్‌నెస్ సెమినార్ ముగింపు సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు శాంతి వనంలో మొక్క నాటారు. ఆయన వెంట షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ కన్హ వ్యవస్థాపకులు దాజీ మధు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయస్థాయి హ్యాకథాన్



జాతీయస్థాయి హ్యాకథాన్‌ను ప్రారంభిస్తున్న ధీరజ్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో జాతీయస్థాయి హ్యాకథాన్ ఘనంగా ప్రారంభం అయ్యింది. కళాశాలలో జనరేటివ్ ఏఐ కార్యక్రమాన్ని ఆర్ఆర్ఎస్ సొల్యూషన్స్ ఎండీ టి.ధీరజ్ రెడ్డి, వర్తుస వైస్ ప్రెసిడెంట్ ఈ.రవీంద్రప్రసాద్‌లు ముఖ్యఅతిలుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల వైస్‌చైర్మన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి, డైరక్టర్ డాక్టర్ సీవీ.క్రిష్ణారెడ్డి, ఈఎఐఈఎస్‌బి డైరక్టర్ విజయ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా ధీరజ్‌రెడ్డి మాట్లాడుతూ ఏఐ పాత్ర ప్రాధాన్యత, నో కోడ్ అప్లికేషన్‌పై వివరించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలు న్యాచురల్ లాంగ్వేజ్ ప్రొసెసింగ్ యొక్క హెల్ప్‌తో అద్భుతాలు చేయవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జి.జనార్ధన్‌రాజు కార్యక్రమ కన్వీనర్‌గా వ్యవహరించగా సీఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ కె.రామేశ్వరయ్య మాట్లాడుతూ మొత్తం 98 టీమ్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా 75 టీమ్స్ పాల్గొన్నాయని తెలిపారు. ప్రతి టీమ్లోఒ ఐదుగురు విద్యార్థులు హ్యాకథాన్‌లో పాల్గొన్నారని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యాజమాన్యం బహుమతులు అందజేశారని పేర్కొన్నారు. వివిధ విభాగాల అధిపతులు, టీపీఓ కె.శ్రీకాంత్, ఐఐసీ సమన్వయకర్త జి.సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా మచ్చేంధర్‌రెడ్డి



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన మచ్చేంధర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆదేశాల మేరకు ఆశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిలుక మధుసూధన్‌రెడ్డి, వైఎస్ చైర్మన్‌గా సిహెచ్.భాస్కర్‌చారీతో మరో 16 మ ందిని సభ్యులుగా నియమించారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డిని డైరక్టర్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా కొనసాగుతున్న మచ్చేందర్‌రెడ్డిని ప్రభుత్వం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్‌గా నియమించడం పట్ల స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మచ్చేందర్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దంపుడు బియ్యం.. దండుకునేందుకు పాట్లు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

**టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు**
**అది ముమ్మాటికీ దంపుడు బియ్యం సొసైటీ భూమే**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** అది ముమ్మాటికీ దంపుడు బియ్యం సొసైటీ భూమి. దాదాపు ఐదు కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో దండుకుంటామంటే చూస్తూ ఊరుకోమని, న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులిమామిడి వీరాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బక్కని మాట్లాడుతూ 1958లో అప్పటి మాజీ ఎమ్మెల్యే దివంగత రాయికల్ దామోదర్ రెడ్డి పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో 900 గజాల స్థలం అగ్రిమెంటు ఉన్నట్లు కోర్టుకు చూపారని తెలిపారు. అసలు దంపుడు బియ్యం సొసైటీలో ఆనాడు చైర్మన్‌గా గోనెల రామస్వామి, డైరెక్టర్లుగా కోడూరు ఈశ్వర్ రావు, దేవునిపల్లి శివరాములు గౌడ్, కుర్వ లింగయ్య, మాజీ ఎమ్మెల్యే దామోదర్ రెడ్డి తదితరులు డైరెక్టర్లుగా చలామనీ అయ్యారని పేర్కొన్నారు. అప్పట్లో దంపుడు బియ్యం సొసైటీ పేరిట నలభై వేల రూపాయలు ఖాదీ గ్రామీణ బోర్డుకు తనఖా రూపంలో ఉండేదని గుర్తుచేశారు. ఈ భూమి హరికిషన్ లోయాకు సంబంధించిందని చెబుతున్నవారు అప్పట్లో దంపుడు బియ్యం సొసైటీ పేరిట రుణం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్లు మధుసూదన్ రావు, పురుషోత్తం రెడ్డిలు సదరు స్థలాన్ని కాపాడాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులు సైతం సాక్షాధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూమి రక్షణకు అప్పట్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సైతం ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ప్రభుత్వానికి భూమిని కాపాడమని సిఫారసులు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నేత గిరిమోని హన్మంతు సైతం ఆనాటి జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయగా వారు స్పందించిన దాఖలాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అప్పట్లోనే మాజీ ఎమ్మెల్యే దివంగత రాయికల్ దామోదర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైన దాఖలాలు ఉన్నాయన్నారు. స్థానికంగా కొంతమంది నాయకులు, అధికారుల తీరు బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తి విషయానికి సంబంధించిన దస్త్రాలు సంరక్షించకపోవడం ఉదాసీనంగా వ్యవహారించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కింది కోర్టులో గాంధీ నగర్ భూమి విషయంలో ప్రజలకు వ్యతిరేఖంగా తీర్పు వచ్చినప్పటికీ ఈ వ్యవహారంలో పై కోర్టులో పెద్దఎత్తున న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# మత్స్యకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేద్దాం

**సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** చెరువులు, కుంటలను కబ్జాల నుంచి, కాలుష్యం నుంచి కాపాడి మత్స్యకారులకు వృత్తి రక్షణ, ఉపాధి జీవిత భద్రత కల్పించాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా కోరారు. ఈనెల 25న ఇబ్రహీంపట్నంలోని ఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించ తలపెట్టిన మత్స్యకారుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడపత్రికను మత్స్యకార సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ సుమారు పదిలక్షల కుటుంబాలు మత్స్యకార వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డు నుంచి ఎన్ఆర్ గార్డెన్ వరకు నిర్వహించే ర్యాలీలో మత్స్యకారులు హలో మత్స్యకార ఛలో ఇబ్రహీంపట్నం అనే నినాదంతో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మత్స్యశాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ముదిరాజ్ సొసైటీ కోఆపరేటివ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్, ముదిరాజ్ మత్స్యకార సంఘాల జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం షాద్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ మంగ వెంకటేష్, ముదిరాజ్ సంఘం నాయకులు అంచ రాములు ముదిరాజ్, పైలయ్య ముదిరాజ్, సంఘం కో కన్వీనర్ భూపాల్, షాద్‌నగర్ తాలుకా ముదిరాజ్ యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుడుముల బాల్‌రాజ్, మత్స్య సొసైటీ అధ్యక్షుడు తోట్ల రాఘవేందర్, యూత్ ఉపాధ్యక్షుడు మంగ అశోక్, యువత కార్యవర్గ సభ్యులు మంగ మధు ముదిరాజ్, గుడాల గిరిబాబు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు: కల్పనారెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కల్పానారెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ఉత్సాహంగా ముగిసాయి. పట్టణంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో 68వ పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో టోర్నమెంట్-ఎంపికలు నిర్వహించారు. జోనల్‌స్థాయి కబడ్డీ, వాలీబాల్ నిర్వహించగా 35 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో గెలుపొందిన బాలిబాలికలకు ముఖ్య అతిధి కల్పనారెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డిల చేతుల బహుమతులను పంపిణీ చేశారు. డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాఘవేంద్రరెడ్డి మచ్చ, ప్రిన్సిపాల్ నీతూ గుప్తా పూరి, యాజమాన్య డైరక్టర్లు సింగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, రాధికారెడ్డి, ఘట్‌కేసర్ జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు, ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్ పరిధిలోని పిజికల్ డైరక్టర్లు, పిఈటి విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవిలోనే అక్రమ నిల్వలు.. కుప్పలు తెప్పలుగా ఇసుక డంప్‌లు

## పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**ధారూర్,సెప్టెంబరు 22,ప్రభాతవార్త;** అడవిని అక్రమార్కులు అడ్డగా చేసుకున్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారు అటవీ ప్రాంతం కాగ్ననది నుండి దర్జాగా ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతుంది. దట్టమైన అడవిలో నుంచి రవాణా మార్గం ఏర్పాటు చేసుకోని దర్జాగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అటవీ శాఖ అధికారులు చోద్యంపై పలు విమర్శలు పుట్టుకొస్తున్నాయి.తాండూర్ నుంచి హైదరాబాద్ వెళ్ళే ప్రధాన రహదారి పక్క నుంచి అటవీలోకి వెళ్ళేందుకు రోడ్డును అమర్చుకున్నారు. ట్రాక్టర్ల రవాణా కోసం అక్రమంగా అడవిలో రోడ్డు ఏర్పాటు చేసి గుట్టు చప్పుడు కాకుండా భీమ్లా బ్రిడ్జి(మైసమ్మ ఆలయ సమీపంలో) వద్దకు ట్రాక్టరు వెళ్ళేందుకు అటవీలో అక్కడక్కడ చెట్లను తొలగించి రోడ్డును చదును చేశారు. పగలు సమయం కాగ్నానది నుంచి ఇసుకను ట్రాక్టర్లుతో డంపు చేసి రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్నారు. ఈ దందా గత 15నుంచి 30, రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా సాగిస్తూ కాసులు కురిపించుకున్నారు. ఇప్పటికి వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లును తరలించినట్టు సమాచారం,



భీమ్లా బ్రిడ్జ్ వద్ద అక్రమంగా డంపు చేసిన ఇసుక

### భారీ సంఖ్యలో ఇసుక డంపులు

రాంపూర్ గ్రామ శివారు మన్‌సాన్‌పల్లి, భీమ్లా బ్రిడ్జ్, సమీప అడవి ప్రాంతాలలో భారీ సంఖ్యలో ఇసుక డంపులను అక్రమార్కులు ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కొక్క డంపు వద్ద సూమారు 20, నుంచి 30, ట్రాక్టర్లు ఇసుక ఉంది. రాత్రి వేళ్ళలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా దళారులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ పనులను సైతం అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇంత జరుగతున్నా కుడా అటవీశాఖ అధికారులు మాత్రం తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత ఉన్న అధికారులు స్పందించి ఇసుక డంపులను సీజ్ చేయాలని పలువురు గ్రామస్థులు పేర్కోంటున్నారు.

# వినాయకుని లడ్డూ రూ.2 లక్షలు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడలో వినాయకుని లడ్డూ రూ.2 లక్షలు పలికింది. ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో విఘ్నేశ్వరస్వామిని ప్రతిష్టించి భక్తితో పూజలు చేసి ఘనంగా ఊరేగింపు జరిపి స్థానిక పుల్చెరుకుంటలో నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా వినాయకుని చేతిలో నిత్యపూజలందుకున్న లడ్డూ, శాలువా, వివిధ రకాల పళ్లను నిర్వహకులు వేలం వేశారు. చందుపట్లగూడకు చెందిన చందుపట్ల హరికాంత్‌రెడ్డి వేలంలో స్వామి లడ్డూను రూ.2 లక్షలకు పాడి దక్కించుకున్నారు. స్వామి మెడలోని శాలువాను వంగ నాగిరెడ్డి రూ.7,000లు, పళ్లను చందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి



రూ.20 వేలకు వేలంలో దకిృంచుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు లడ్డూ దకిృంచుకున్న హరికాంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అం దజేశారు. లడ్డూ అత్యధికంగా రెండు లక్షలు పలకడంపై నిర్వహాకులు, భక్తులు గణేశుని ఆశీ స్సులు పొందాలని వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**షాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎర్రోనిగూడ గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని ఆదివారం ఆయన నివవాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ....బీఆర్ఎస్ హయంలో ఎంతోమంది మంత్రులను కలిసిన రోడ్డు వేయలేదని, మా గ్రామానికి వెళ్లాలంటే రోడ్డును చూసి ప్రజలు భయపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన మా గ్రామానికి బీటీ రోడ్డు వేయాలన్నారు. దీనికి మధుసూదన్‌రెడ్డి స్పందిస్తూ....కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా మంత్రితో మాట్లాడి త్వరలోనే గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మల్లారెడ్డి, మాధవరెడ్డి, నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులున్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లిలో మీసాల రాములమ్మ మృతి చెందడం జరిగింది. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్ప ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 3000 రూపాలయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితజోతయ్య సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్ యాదయ్య మాజీ వార్డు మెంబర్ ఈశ్వర్ దశర థ వెంకయ్య యాదయ్య రవి కుమార్ రాములు కృష్ణ మల్లేష్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట మండల కేంద్రంలో..**



**కేశంపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రానికి చెందిన కర్రే లక్ష్మమ్మ ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందింది. కేశపేంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపే మాజీ జడ్పిటిసి విశాల శ్రవ ణ్‌రెడ్డి మృతురాలి కుటుంబానికి కేశంపేట మండల కేంద్రానికి చెందిన కా ంగ్రెస్ నాయకుల ద్వారా ఆదివారం 5000 వేల రూపాలయల ఆర్థి క సాయాన్ని అందజేశారు. కా ంగ్రెస్ నాయకులు యెన్నం శ్రీకాంత్‌రెడ్డి తలసాని రమణారెడ్డి కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి ఎడ మ సురేందర్‌రెడ్డి కొప్పు కృష్ణయ్య తిమ్మగళ్ల రామచంద్రి తిమ్మగళ్ల ఆంజ నేయులు జాన్ గుర్రాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా మార్గంలో పసుల బుచ్చయ్య అడుగులు



బండోనిగూడలో మంచినీటి బిందెను అందిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**నందిగామ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** గ్రామాభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మానవసేవయే మాధవ సేవగా భావించి సేవ మార్గంలో అడుగులు వేస్తున్నారు బండోని గూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య . నందిగామ మండలం బండోనిగూడ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అత్యం త సన్నిహితుడిగా ఉన్న బుచ్చయ్య తన సొంత ఖర్చులతో ఫిల్టర్ వాట ర్ కేంద్రాన్ని గూడెంలో ఏర్పాటు చేశారు. ప్రజలే దేవుళ్లుగా కాంగ్రెస్ పార్టీ దేవాలయంగా భావించిన ఆయన సేవ కార్యక్రమాల్లో ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. దాహార్తి తీరుస్తున్న దయామయుడిని షాద్‌గనర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** ఫరూఖ్‌నగర్ మండలం అయ్యావారిపల్లి చెరువులో ఆదివారం మధ్యాహ్నాం ఓ వ్యక్తి చాపల వేటకు వెళ్లి దుర్మరణం పాలైనట్లు షాద్‌నగర్ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామానికి చెందిన కుర్వగూడెం అంజయ్య అనే వ్యక్తి అయ్యావారిపల్లి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి వల చుట్టుకొని మృతి చెందినట్లు సీఐ తెలిపారు. శవాన్ని వాగు నుంచి బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్తే జాగ్రత్తగా ఉండాలని సీఐ విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు.

## అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు

**కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**పెద్దేముల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** అజ్ఞాన పొరలు తొలగించి జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2007-2008 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్న స్థానం ఎంతో గొప్పదని, ప్రతిఒక్కరికి ఆయనే మార్గదర్శి అని అన్నారు. ఉపాద్యాయులు మాట్లాడుతూ విద్యాభోధ నలు చెప్పిన మమ్ములను గుర్తించుకొని తమను విద్యార్థులు సన్మానిం చడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకునేది ఉపాద్యాయులేననిఅన్నారు. తమచే విద్యాబు ద్దులు నేర్చుకున్న ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులుమాట్లాడుతూ గత 17 సంవత్సరాల క్రితం తాము పదవతరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని, అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలుగుర్తుకు వస్తు న్నాయని, వాటిని నెమరువేసుకొని ఆనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యా యులు ఎస్.మహిపాల్‌రెడ్డి, ఉపాద్యా యులు శ్రీనివాస్‌రెడ్డి, అక్కమ హదేవి, సుమని కుమారి, శ్రీధర్. పీఈటి రామ్,మాజీ సర్పంచ్ ఆర్.శ్రావన్, మాజీ యంపిటిసివై. శ్రీనివాస్ సోషల్ వర్కర్ కే.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**షాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** ప్రతి పల్లెలో బీజేపీ బలోపే తానికి కృషి చేయాలని,పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కక్కులూర్ గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమన్నారు. పీఎం నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్దిలో దూసుకుపోతుందన్నారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ బూత్ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్, విష్ణు, సురేష్, నరేష్, రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు మహాలక్ష్మీ పత్రాలను అందిస్తున్న నాయకులు

## మహాలక్ష్మి పథకం పత్రాలు అందజేత

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్22, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం మేడిచెట్టుతాండ గ్రామంలో ఎల్‌పిజీ సిలిండర్ లబ్దిదారులకు మమలక్ష్మీ పత్రాలను కొడంగల్ కాంగ్రేస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులు రాజునాయక్, వినోద్‌నాయక్ లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎల్‌పిజీ సిలిండరును అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మీ పథకంను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వార మహిళా సాధికారత, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలపై ఆర్థికభారం తగ్గించడం, కాలుష్యరహితంగా ఉండేందుకు 5వందలకే ఎల్‌పిజీ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో అర్హులైన అబ్దిదారులకు ఆన్‌లైన్ ద్వార సబ్సిడీ అమౌంట్‌ను నాలుగురోజులలో వారి బ్యాంకు ఖాతాలో జమాచే యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, మోహన్‌నాయక్, సక్రిబాయి, సుశీలబాయి, అఒఈమ్మబాయి, జానకిబాయి, తదితర ులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న గురునాథ్‌రెడ్డి

**కొడంగల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గురునాథ్‌రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలో మిలాద్ కమిటీ అధ్వర్యంలో స్థానిక షాబజార్లో రక్తదాన శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని అత్యవసర సమయాలలో దాతలు ఇచ్చేరక్తం ప్రాణాలను కాపాడుతుం దన్నారు. మిలాద్ కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## థ్యాంక్స్ ఎమ్మెల్యే సాబ్..

**కాంగ్రెస్ పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి**



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న చెంది తిరుపతిరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** ఎమ్మెల్యే సాబ్ థ్యాంక్స్ అంటూ షాద్‌నగర్ పట్టణ యువ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి కృతజ్ఞ తలు తెలిపారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు క్రిస్టియన్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా లోవోల్టేజ్ సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను కాంగ్రెస్ నాయకులు చెంది తిరుప తిరెడ్డి దృష్టికి తేవడంతో ఆయన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూ రు చేసినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసుల తరుఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌కు సన్మానం



దినేష్ రెడ్డిని సన్మానిస్తున్న స్నేహితులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నూతన చైర్మన్‌గా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన నారం దినేష్ రెడ్డికి ఆయన తల్లి ఆధ్వర్యంలో వారి చిన్ననాటి స్నేహితులు సన్మానం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో దేవాలయ అభివృద్ధికి వారి వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలమోని జగన్, రాజ్ సర్కార్, మఠం రిషికేష్, రవితేజ, ముడావత్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలి: ఎమ్మెల్యే




ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దాండియా నైట్ ప్రోగ్రాం నిర్వాహకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** దసరా ఉత్సవాల్లో భాగంగా ఈవెంట్ ఆర్గనైజర్ శ్రావణ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో మొదటి సారిగా మయుక్త వారి దాండియా నైట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఆదివా రం ఈ కార్యక్రమానికి సంబంధించిన టికెట్లను బుక్ చేసుకునే వెబ్‌సైట్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే వెబ్‌సైట్‌ను ప్రారంభించి తానే స్వయంగా ఐదు టికెట్లు బుక్ చేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ఉన్న ఈ ఈవెంట్‌ను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. నియోజకవర్గ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. బుకింగ్ కోసం 8886111392 నెంబరుకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. సాయం శ్రీనివాస్, పెద్ది రామ్మోహన్, పెండ్యాల జగదీశ్వర్, నిర్వాహకులు శ్రవణ్, పవన్, రిషి, శ్రీవాస్తవ, వైష్ణవి, శ్రీనివాస్, రాజేష్, మహమూద్, పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అందె బాబయ్య

## సభ్యత్వ నమోదుతో బీజేపీ బలోపేతం

**రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య**

**కొత్తూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుంది. బీజేపీ మండల అధ్యక్షుడు మంగలి రమేష్ ఆధ్వర్యంలో గూడూర్, మల్లాపూర్ గ్రామాల్లో పార్టీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహిం చబడింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య పాల్గొని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ సిద్దాంతాలు, పార్టీ బలోపే తం వంటి అంశాలను కార్యకర్తలకు వివరించారు. సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సహకారంతో బీజేపీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గట్టు శివలింగం, సభ్యత్వ నమోదు సహాఇంచార్జీ అత్తాపురం మహేందర్‌రెడ్డి, మల్లాపూర్ అధ్యక్షుడు వరుణ్‌గౌడ్, తాళ్లగూడెం అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, కొత్తూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మధుసూదన్, కొత్తూర్ మండల యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ మహేందర్, యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్, సోషల్ మీడియా సాయిముదిరాజ్, పాండురంగారెడ్డి, సాయి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మక్తగూడ పంచాయతీ నుంచి పెద్దగుట్ట తండాను విడదీయొద్దు



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

**కొత్తూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** గూడూర్ గ్రామస్థులు పెద్దగుట్ట తండాను మక్తగూడ గ్రామపంచాయతీలోనే ఉంచాలని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం గూడూరులోని చేగూర్ కన్హా శాంతివనంలో జరిగిన ఈకార్యక్రమంలో వారు, పెద్దగుట్ట తండాను గూడూరులో కలపకుండా, మక్తగూడ గ్రామపంచాయతీలోనే కొనసాగించాలని తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కొత్తూర్ మండలంలోని ఉమ్మడి గూడూరు పంచాయతీలో మక్తగూడ, పెద్దగుట్ట తండాలను ఒక పంచాయతీగా, మల్లాపూర్ తండా, లోక్యతండా, రాగ్యతండా, కమ్లతండాలను మరో పంచాయతీగా ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే పెద్దగుట్టతండా కొంతమంది గూడూరులో సంతకాలు పెట్టించి తమను గూడూరు పంచాయతీలో విలీనం చేయాలని ప్రయత్నం చేశారన్నారు. గూడూరు గ్రామపంచాయతీలో ఇప్పటికే 1700 జనాభా, 1250ఓటర్లు, 10వార్డులు ఉన్నందున మరెవరిని విలీనం చేయవద్దని గ్రామస్థులు ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో గూడూర్ మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ ఉప్పల దయానంద్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, రమేష్, ఆశోక్, మల్లేష్, శివరాజ్, చంద్రయ్య, వెంకటేష్, రాజు, శ్రీశైలం, మహేందర్‌రెడ్డి, నారాయణ, గణేశ్వర్, రవి, లింగం, యాదయ్య, సుధాకర్, రాఘవేందర్, వంశీ, నరేష్, సలీమ్, జంగయ్య, గోపాల్, బాలయ్య, కృష్ణయ్య, ప్రకాష్, రాజు, శివరాజ్, గూడూర్ గ్రామస్థులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

**కోట్‌పల్లి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్వర్యంలో జరిగిన రెండవ విడుత సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహరాజ్ గంజి మాజీ ఎమ్మెల్యే శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ హజరై అయ్యారు. ఈసందర్భంగా బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ. కోట్‌పల్లి మండలానికి 5400, సభ్యత్వ నమోదు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి బూత్‌లో 200 సభ్య త్వాలు నమోదు అయ్యేలా బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు కోసం 25వ తేది వరకు సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని అందరు కలిసి కట్టుగా గ్రామ స్థాయిలో బిజెపి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాండ్ల శివరాజ్, వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్లనందు, జిల్లా ఉపాధ్యక్షులు రాము, సీనియర్ నాయకులు కెపి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిరాల రవి, నర్సింహరెడ్డి, అశోక్, పతాంగె పాండు, మహేందర్‌రెడ్డి, నాగారం శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ అంబికా రాజు, మండల ప్రధాన కార్యదర్శి కె.చంద్రయ్య, వెంకట్ చారీ జగదీశ్వర్ శివకుమార్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## దేవాలయానికి సిమెంటు వితరణ

**విహెచ్‌పి విభాగ్ సహ కార్యదర్శి మఠం రాచయ్య**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికై తనవంతుగా ఇరవై ఐదు సిమెంటు బస్తాలను ఆలయ అందజేసినట్లు విశ్వహిందు పరిషత్ విభాగ్ సహ కార్యదర్శి మఠం రాచయ్య తెలిపారు. ఆదివారం ఆలయ నిర్వాహకులైన కక్కునూరి వెంకటేష్ గుప్త, అనుమారి వెంకటయ్యలకు అందజేసినట్లు పేర్కొన్నారు.

## లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వాడడం మహాపరాధం

**బ్రాహ్మణ సేవాసమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవి శర్మ**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారికి నివేదన చేసే లడ్డూ ప్రసాదంలో జంతు సంబంధిత కొవ్వు పదార్థాలు కలపడం మహాపరాధమని బ్రాహ్మణ సేవాసమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా నెయ్యిని కల్తీ చేయడం దురదృష్టకరమని, ఇప్పటికైనా దోషులను కఠినంగా శిక్షించి, మున్ముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానంపై ఉందని అన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవి శర్మ డిమాండ్ చేశారు.

## గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవు

**షాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు ధరిచేరవని రుద్రారం మాజీ సర్పంచ్ బండ స్వర్ణలతసతీష్ యాద వ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.





నిమజ్జనానికి తరలి వెళుతున్న బోజ్జగనపయ్య

## భక్తి భావంతో వినాయకుడి నిమజ్జనం

**నవాబుపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త** మండల పరిదిలోని పులుమామిడిలో భక్తి శ్రద్దలతో శనివారం రాత్రి బోజ్జగనపయ్య నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభయాత్ర ఆట పాటలతో అంగరంగా వైభంగా సాగింది. వినాయకుని విగ్రహ ఈరేగింపుకోసం తయారు చేసిన ప్రత్యేక రథంను ఆకర్శనీయంగాతిరొక్క పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు దీంతో ప్రత్యేక ఆకర్శణగా నిలిచింది. యువత ప్రత్యేకంగా నిమజ్జనానికీ రూపకల్పన చేశారు. సాదరణంగా ఢీజే హోరులో పిచ్చి పాటలతో నిమజ్జం చేస్తున్న ఈ రోజుల్లో పులుమామిడి యువకులు భిన్నంగా నిర్వ హించారు. కోళాటం కళాకారుల నృత్యాలతో భక్తి పాటలతో, బోనాల ఈరేగింపుతో నిమజ్జనం ఆదాంతం అంగరంగవైభంగా సాగింది. యువత భక్తిభావంతో నిమజ్జనం చేయడాన్ని గ్రామస్తులు ప్రశంశించారు. ఆదే తీరు ప్రతీఏటా కోనసాగించాలని సూచించారు.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



విద్యార్థులకు ప్రసంసాపత్రాలు అందజేస్తున్న నిర్వహాకులు, మాస్టర్లు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబరు 22,(ప్రభాతవార్త):** కరాటే పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ఈగల్ కుంగ్‌ఫూ ఆద్వర్యం లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియాన్‌షిప్ 2024బ్రుస్లి కుంగ్‌ఫూ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. కటాస్ విభాగంలో శ్రీనివాస్ మొ దిటి స్థానం సాదించగ కనుక నీతు రెండవ స్థానం సాదించాడు. ఈ సందర్భంగా వికారాబాద్ గ్రాండ్ మాస్టర్ ఖాజాపాషా, శ్రీను కేశవగౌడ్, ఆశ్వినిలు విద్యార్థులను అభినందించి మెమోంటోలు, ప్రసంసాపత్రాలు అందజేసినట్లు మాస్టర్ నందు తెలిపారు.

## స్వచ్ఛత హి సేవలో 2 కే రన్




2 కే రన్‌లో చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 22, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భాగ్యనగర్ నందన వనం వద్ద 2కే రన్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమా నికి పలువురు కౌన్సిలర్లు, నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని మానవహారంలో పాల్గొన్నారు. అనంతరం పార్కులోని వాకింగ్ ట్రాక్ గుండా 2 కే రన్ నిర్వహించారు. స్వచ్ఛత హి సేవపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2 కే రన్ నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు ఎస్. రవీందర్ గౌడ్, గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బా ల్‌రెడ్డి, ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్‌చంద్రరెడ్డి, మున్సిపల్ పారిశుద్ధ్య ఇన్‌స్పె క్టర్ వాణి, నాయకులు అబ్బవతి నర్సింహ, ఎస్. శ్రీనివాస్ గౌడ్, ఆకిటి బాల్‌రెడ్డి, పరుశురాం, మున్సిపల్ సిబ్బంది, పాదచారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓబీసీ, ఎంబీసీ మోర్చ కోకన్వీనర్‌గా రఘు



**ఘట్‌కేసర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఓబీసీ, జిల్లా ఎంబీసీ మోర్చ కోకన్వీనర్‌గా సాల్వేరు రఘు వంజరి నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్య క్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు మహేందర్‌యాదవ్‌ల చేతుల మీదుగా రఘు నియామకపత్రం అందుకున్నారు. ఎదులాబాద్‌కు చెందిన రఘు బీసీల సమస్యలపై చురుకుగా పనిచేస్తుండటంతో ఆయనను జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు గుండ్ల అంజనేయులు, కాలేరు రామోజీ, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, ఎదుగని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈసందర భ్ంగా రఘు మాట్లాడుతూ శక్తి వంచన లేకుండా సభ్యత్వాలను చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కలియుగ వైకుంఠ సన్నిధిలో అపచారమా..!

**షాద్‌నగర్ ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** కలియుగ వైకుంఠం సన్నిధిలో తిరుపతి లడ్డూలో జంతు కళేబరాల నుంచి వచ్చిన నూనె కలపడంతో మహా అపచారం చోటు చేసుకుందని, జాతీయ సంస్థలు, ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన నివేదికలు ప్రపం చవ్యాప్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశా యని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్ విచారం వ్యక్తం చేశారు. అత్యంత మహా ప్రసాదంగా భావించే తిరుపతి లడ్డూ తయారీలో ఇలాంటి దుర్మార్గానికి పాల్ప డడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో అనుసరించిన విధానాలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయ న్నారు. లడ్డూలో జంతువుల నుంచి తీసిన కొవ్వు పదార్థాల మిశ్రమాన్ని, ఆయిల్‌ను వాడటమనే విషయం తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తుందని, ఈ ఘట నపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వాస్తవాలు నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిం దిగా డిమాండ్ చేశారు. ఒక భక్తుడిగా ఇది ఎంతో విచారకరమని, ఎంతో బాధా కరమని ఆవేదన వ్యక్తం చేశారు. అందు కు బాధ్యు లైన వారిని కఠినంగా శిక్షిం చాలన్నారు. అయితే తిరుమల పుణ్య క్షేత్రంలో జరిగిన అపరాధానికి ప్రక్షాళన చర్యలు చేపట్టిందని, అయినప్పటికీ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వారి ఆవేదన, ఆగ్రహాన్ని అర్థం చేసుకొని భవిష్యత్తులో తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలను మీడియా ముఖంగా వివరిం చాల్సిన అవసరం ఉందన్నారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **KOVURU RAVINDRA,** S/o Kovuru Yathirajulu had lost Original Link Registered Sale Deed, Dated 06.05.1996 bearing Document No.1978/1996 and Registered Rectification Deed, Dated 29.12.1997 bearing No.6234/1997 in respect of Plot Nos.37 & 38, admeasuring 640 sq.yds in Sy.Nos.182, 186/P and 187, situated at Abdullapurmet Village and Grampanchayath, Abdulla purmet Revenue Mandal, Ranga Reddy District while travelling from Choutuppal to Abdullapurmet in the Auto.

If any person or persons finds the said Original Link Registered Sale Deed, Dated 06.05.1996 bearing Document No.1978/1996 and Registered Rectification Deed, Dated 29.12.1997 bearing No. 6234/1997 the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client.

Hence this Public Notice.

**Sd/- K.GOPI SHANKAR YADAV**
**Advocate**
#14-13, Adbullapurmet,
Ranga Reddy District-501 505
**Phone: 7330892709**

## కేంద్రమంత్రి మాండవియాను కలిసిన మల్లేశ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలశాఖ మంత్రి డ్వాక్టర్ మున్సుఖ్ మాండవియాను అనురాగ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయకర్త డ్వాక్టర్ చెన్నకేశ్ మల్లేశ కలిశారు. హైదరాబాద్‌లోని మేగంపేట్ ప్లాజాలో కేంద్రమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా మల్లేశ ఏయూలో నిర్వహి స్తున్న వివిధ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల స్థూల దృష్టిని అందించారు. సామాజిక అభివృద్ధి, సేవా కార్య క్ర మాలను ప్రోత్సహించడంలో యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ చురుకైన భాగస్వామ్యం, అంకితభావాన్ని ఆయన తెలియజేశారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో వారి నిబద్ధతను ప్రదర్శి స్తూ ప్రోగ్రామ్ అధికారులు, వాలంటీర్లుకు యాజమాన్యం యొక్క ఉత్సాహభరితమైన మద్దతును పేర్కొన్నారు.

## శామీర్‌పేట లేక్ వద్ద వాకింగ్



శామీర్‌పేట లేక్ వద్ద వాకింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ సహకారంతో సివిల్ సొసైటీ గ్రూపులు, ప్రభుత్వ సిటీ కళాశాల, దక్కన్ హెరిటేజ్ అకాడమీ, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల, సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్, హిమాయత్నగర్లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆదివారం శామీర్‌పేట లేక్ అవుట్ ఫ్లో ఒడ్డున వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటాక్ జాతీయ పాలక మండలి సభ్యుడు ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ, శామీర్‌పేట పరిరక్షణ కమిటీ కన్వీనర్ రవీంద్రారెడ్డి, వాటర్ హర్వెస్టింగ్ నిపుణుడు సుభాష్‌రెడ్డి, ఎఫ్‌బీహెచ్ సభ్యుడు నరహరి, పర్యావరణ వేత్తలు, పాఠశాల యాజమాన్య సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి గత రెండు మూడు రోజులుగా బాగా మద్యం సేవించి బ్లుస్టార్ హోటల్ ఏరియాలో ఫుట్‌పాత్‌పై పడుకొంటూ ఆదివారం ఉదయం చనిపోయాడని వయసు సుమారు 30 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. చనిపోయిన వ్యక్తి బ్లూ ఫ్యాంట్, గీతలున్న తెల్ల చొక్కా ధరించినట్లు తెలిపారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎస్సార్‌నగర్ పోలీసులను ఆశ్రయించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి పేదవాడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు , జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. ఆదివారం బోరబండ సైట్ 3 వీకర్‌సెక్షన్ కాలనీలో ఏడు మందికి సిఎమ్ఆర్ఎమ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని కార్మిక నగర్ చౌరస్తాలో 8మందికి సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కృష్ణమోహన్, విజయ్‌కుమార్, బాబురావు, రమేష్ యాదవ్, చోటు, బషీర్, వినోద్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు

**ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** విశ్వకర్మలకు కేంద్ర ప్రభుత్వం తగు చేయూత అందిస్తుందని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటి అధ్యక్షుడు బొడ్డుపల్లి రవిప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు బిక్షపతిచారి, కోశాధికారి సూర్యప్రకాష్, ఉపాధ్యక్షుడు చొప్పదండి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ ఎస్. మధుసూధనచారి, సంఘం గౌరవ సలహాదారులు లాలుకోట వెంకటచారి, రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహనచారి, మునుగంటి సతీష్‌కుమార్, మెట్టు సాయికుమార్, ఆచారీ, జూలూరీ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ విశ్వకర్మల కోసం ప్రత్యేకంగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అర్థికంగా, సామాజికంగా రాణించేందుకు ప్రభుత్వం తగు చేయూత అందిస్తుందన్నారు. విశ్వకర్మ కులస్థులకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో భవనం నిర్మించి వారికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అఖండ ప్రతిజ్ఞ, కలశ స్థాపన, ద్వజారోహణం, విశ్వకర్మ భగవానుడికి అభిషేకం, పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకటేశ్వరెడ్డి, తవిడబోయిన గిరిబాబు, పావనీరెడ్డి, పలువురు విశ్వకర్మ సంఘం నేతలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



1977-79 సంవత్సర పూర్వ విద్యార్థుల దృశ్యం

**రాయపోల్ సెప్టెంబర్22 ప్రభాతవార్త** రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1977 నుంచి 79 వరకు చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక అదివారం జరిగింది. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘపంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. కార్యక్రమంలో గురువులు నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, మృతుంజయశర్మ, లింగారెడ్డి, వైకుంఠం, మల్లారెడ్డితో పాటు ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లా కేంద్రంలో..

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మల్టీపర్పస్)లో 2007లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మోకిడి నరసింహ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాత జ్ఞాపకాలతో తమ అనుభవాలన్ని పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం గురువులు జి.తిరుపతిరెడ్డి, అంజయ్య, జమీర్‌మొయోద్దీన్, నరసింహ్మారెడ్డి, శ్రీనివాస్, ఆశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగరాజులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి,తిరుపతిరెడ్డి మాట్లాడూత కుల, మతాలకతీతంగా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సమాజాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థుల నుంచి యువకులుగా మారిన పూర్వ విద్యార్థులు సమాజంలో మానవ విలువలను పెంపొందించాలన్నారు.

# మధురాపురం 'లడ్డు'నా మజాకా..!

### గణేష్ లడ్డూ 9.31 లక్షలకు దక్కించుకున్న ఎన్. పుల్లారెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో లడ్డూ వేలం అంటే అందరికీ ఆసక్తే. చాలామంది నిర్వాహకులు వేలం పాటతో వచ్చిన సొమ్మును మరుసటి సంవత్సరం పండగ నిర్వహణకు ఉపయోగిస్తుంటారు. లేదా సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఏడాదికి ఏడాది లక్షల్లోనే విలువ చేస్తున్న మధురాపురం లడ్డు గురించి ఈ ప్రాంతంలో ఆసక్తి ఏర్పడుతుంది. ఇంతకీ మధురాపురం గణేష్ లడ్డు కథేంటో ఈ స్టోరీలో చూద్దామా..!

### మధురాపురమా మజాకా

మధురాపురం గ్రామంలో రెడ్డి సేవా సమితి గణేష్ లడ్డూకు ప్రతి సంవత్సరం లక్షలు వెచ్చించి కైవసం చేసుకుంటున్నారు. గ్రామ మాజీ ఎంపీటీసీ మల్కయ్య గారి భార్గవ్ కుమార్ రెడ్డి (మిన్ను) అందించిన వివరాల ప్రకారం..2024లో గణేష్ లడ్డూ అక్షరాల 9లక్షల 31 వేల రూపాయల ధర పలికింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత నంద్యాల పుల్లారెడ్డి ఈ దఫా రెడ్డి సేవాసమితి వేలం పాటలో లడ్డూ దక్కించుకున్నారు. ఈ గ్రామంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో 2011లో గ్రామ మాజీ సర్పంచ్ లక్నాపురం శివారెడ్డి 41,116 రూపాయలకు మొదటి గణేష్ లడ్డూను కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత చెన్నారెడ్డి 42,116, ఆ తర్వాత 2013లో అనంత పద్మనాభరెడ్డి 73,116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. 2014లో మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి 35,116, 2015లో సింగిరెడ్డి రంగారెడ్డి 33,116, 2017లో లక్నాపురం అమర్‌నాథ్ రెడ్డి 34,116, 2018లో నంద్యాల పుల్లారెడ్డి 1,05,300లకు లడ్డూను దక్కించుకున్నారు. 2019లో రాజశేఖర్ రెడ్డి 2లక్షల 31,111 వేల రూపాయలకు, 2021లో కనీవినీ ఎరుగని రీతిలో చందా రవీందర్ గుప్త అనే వ్యక్తి ఏకంగా 13లక్షల 62,116 రూపాయలకు మొదటిసారిగా రికార్డు స్థాయిలో లడ్డూను కైవసం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత 2022లో మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి 11లక్షల 16,116 రూపాయలకు, గత సంవత్సరం 2023లో శేరి పర్వత్ రెడ్డి అనే వ్యక్తి 11లక్షల 51,116 రూపాయలకు లడ్డూను దక్కించుకోగా 2024లో నంద్యాల పుల్లారెడ్డి 9లక్షల 31వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఏడాదికి ఏడాది ఎంతో అభివృద్ధి సాధిస్తున్న మధురాపురం గ్రామంలో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పండగలు చేసుకుంటున్నారు. రెడ్డి సేవా సమితి ఒక అడుగు ముందుకేసి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున డబ్బులు వెచ్చించి లడ్డూను కైవసం చేసుకొని, ఆ డబ్బులను సామాజిక ధృక్పథం కోసం వినియోగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధురాపురంలో లడ్డూ బాబుల జోరు.. రెడ్డి సేవా సమితి హోరు అంటూ నియోజకవర్గంలో చర్చ మొదలైంది.



లడ్డూను నంద్యాల పుల్లారెడ్డికి అందజేస్తున్న భక్తులు

### కలిసికట్టుగా..ఐక్యమత్యంతో కృషి

మధురాపురం గ్రామంలో ప్రజలు అందరూ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి సామాజిక సేవలకు పాటుపడుతుంటామని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ మల్కయ్యగారి భార్గవ్ కుమార్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జరుగుతున్న ఉత్సవాలు అందరికీ ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశంతో సంప్రదాయబద్ధంగా గణేష్ నవరాత్రుల పండగను నిర్వహిస్తామని తెలిపారు. లక్షలు పెట్టి వేలంపాటలో లడ్డూను కైవసం చేసుకొని సదరు డబ్బులను రెడ్డి సేవా సమితి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరగుతుందని ఆయన తెలిపారు.

## జోనల్ క్రీడాపోటీల విజేతజట్లు..ఎంపికలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ఆటతీరును ప్రదర్శించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేశారు. ఘట్‌కేసర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రెండు రోజుల పాటు జోనల్ క్రీడలను నిర్వహించారు. కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో మొదటి స్థానంలో ఎంజెపిటి, ద్వితీయ స్థానంలో శ్రీసాయివాణి, బాలుర విభాగం మొదటిస్థానంలో ఎస్‌పిఆర్, ద్వితీయ స్థానంలో అన్నోజీగూడ జడ్పీహెచ్‌ఎస్, కబడ్డీ అండర్-14 బాలికల్లో అవుషాపూర్ ఎంపీయుపిఎస్, ఘట్‌కేసర్ ఎంజెపిటి, బాలుర విభాగంలో ఎస్‌పీఆర్, ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్ జట్లు గెలుపొందాయి. వాలీబాల్ అండర్-17 బాలికల్లో ఘట్‌కేసర్ టిఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్, ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్, బాలురల్లో ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్, ఎంజెపిటి బీసీ డబ్ల్యు, అండర్-14లో బాలికల్లో విద్యాజ్యోతి, ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్, బాలురల్లో ప్రథమ స్థానం ఎస్‌పీఆర్, ద్వితీయ స్థానంలో ఎంజెపిటి బిసి డబ్ల్యు జట్లు విజేతలుగా నిలిచాయి. జోనల్ కార్యదర్శి శ్రీరాములు విజేత జట్లకు బహుమతులను అందజేసి అభినందించి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.

## కిరాణా కొట్టుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** టీ కొట్టు నడుపుకుంటూ జీవిస్తున్న వ్యక్తి చక్కర కొనుగోలుకు కిరాణా కొట్టుకు వెళ్లి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ బి సాయిలు కథనం ప్రకారం... కర్ణాటకలోని ఔరాద్ తాలుకా కొర్రికల్ తండాకు చెందిన పవర్ ప్రకాష్ 35) రెండు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఇరక్‌పల్లి తండాకు చేరుకుని టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 10వ తారీఖున చక్కెర కొనుగులుకై వెళ్లిన వ్యక్తి రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాలేదన్నారు. బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం గాలించిన ప్రయోజనం లేకపోవడంతో ఆదివారం అదృశ్యమైన పవర్ ప్రకాష్ భార్య మరణి బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిలు వివరించారు.

## పారాయణ ముగింపులో పాల్గొన్న ప్రముఖులు

**మునిపల్లి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ పట్టణంలో నిర్వహించిన శ్రీ సిద్ధాంతాసికమణి పారాయణ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి కర్నాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, హుమ్నాబాద్ మాజీ ఎమ్మెల్యే రాజశేఖర్ పాటిల్, శ్రీశైల జగద్గురువు డ్వాక్టర్ చిన్న సిద్దిరామ పండితారాధ్య శవాచార్య మహాస్వామి, తెలంగాణ రాష్ట్ర ధర్మ ప్రచార అధ్యక్షులు జగదేవ్ హిరామట్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్, సదాశివపేట వీరశైవలింగ సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు సిద్దాపురం అరుణ్‌కుమార్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్‌కుర్తిలో బుద్ధం శరణం గచ్ఛామి పూజలు

**-పాల్గొన్న గుబ్బపు ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్**

**మనూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుల్‌కుర్తిలో ఆదివరం బుద్ధం శరణం గచ్ఛామి పూజా కార్యక్రమాలను గ్రామంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు గుబ్బపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా భీం ఆర్మీ అధ్యక్షులు తుకారం, గ్రామస్థులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటి డైరెక్టర్ అనుముల మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, నమ్లిమేట్ తాజీ మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటిసి సభ్యులు, ఎస్‌సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు రాథోడ్ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, మాజీ నారాయణఖేడ్ మంల బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రార్ తాజీ మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాగల్‌గిద్ద మండల మాజీ వైస్ ఎంపిపి అధ్యక్షులు పండరి యాదవ్, కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్కే గంగారం ముదిరాజ్, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి సభ్యులు అమ్ర్యానాయక్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కంగ్టి మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, పరశురాంరెడ్డి, తుకారం పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** పడుగుపాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో శనివారం రాత్రికి చోటు చేసుకుంది. ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బూచినెల్లి నాగమ్మ (41) శనివారం వ్యవసాయం చేసుకునేందుకు తనకు చెందిన వ్యవసాయ పొలంకు వెళ్లింది. శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుండం ప్రారంభం కావడంతో నామమ్మ ఇంటికి పయనమయింది. ఇంటికి వెళుతున్న క్రమంలో 6 గంటల ప్రాంతంలో గ్రామ శివారులో ఎర్రరాయిక్వారి వద్ద పిడుగు పాటుకు గురై అక్కడికి అక్కడే మృతి చెందిందన్నారు. గంగ్వార్ నుంచి న్యామతాబాద్‌కు వస్తున్న ఆటో డ్రైవర్ రోడ్డుపై మహిళ పడి ఉండటాన్ని గమనించి గ్రామస్థులకు సమాచారం అందించగా అందరు వచ్చి చూసే సరికి మహిళ మృతి చెంది ఉందని, మృతి చెందిన మహిళ బూచినెల్లి నాగమ్మగా గుర్తించారు. ఆదివారం మృతురాలి కుమారుడు బూచినెల్లి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాఘవ నాట్యమృత కళానికేతన్ నాట్య గురువు శ్రేయస్‌జోషి శిష్య బృందం ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశగానం, త్రిమాత కౌత్వం, శివస్తుతి, దశావతారం, అన్నమయ్యకృతి, కళింగ నర్తన, అభంగ్ నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. కళాకారులు భవానీ, కృతిక, వర్ష, భవ్య, సన్నిధి, శ్రీనిధి, మనస్వి, ఖుషి, అపేక్ష తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

## అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి

### జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం విఐపి ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందన్న అశాభావం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు హౌసింగ్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తుందని తెలిపారు. ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం పెద్దలు చూపిస్తున్న మార్గదర్శకం మేరకు సమాజంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నియెజకవర్గ, మండలాల వారిగా సమావేశాలను నిర్వహించి వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు. రానున్న వారం రోజులలో ప్రాంతాలవారీగా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని గడ్డమీది బాలరాజు స్పష్టం చేశారు. వచ్చే నెలలో జూనియర్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు. యూనియన్లకు అతీతంగా మండలాలు, నియోజకవర్గం వారీగా సీనియార్టీ ప్రతిపాదికతన లిస్టులను తయారు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న భక్తజనులు

**పాపన్నపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారు తల్లిగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా చేరుకుని బోనాలు, ఒడిబియ్యం సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది రవివీర్ కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## తెలంగాణ వ్యాప్తంగా విజిఎల్ఎస్ హెల్త్‌కేర్ సేవలు అమలు

### ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ఐడి రిజిస్ట్రేషన్లు నమోదు

**ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** వహ్నిజా గ్లోబల్ లైఫ్ సైన్సస్ కంపెనీ డిజిటలైజేషన్ ఫర్ హెల్త్ కేర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం రామంతాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. విజిఎల్ఎస్ హెల్త్ కేర్ రంగంలో డిజిటలైజేషన్ సర్వీసెస్ కల్పించేందుకు పీఆర్జెనిక్స్ టెక్ సహకారంతో దక్షిణ భారతదేశంలోని తెలంగాణలో తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు సంస్థ నిర్వహకులు డా.ఐ.ప్రియదర్శిని తెలిపారు. ఆరోగ్య రంగంలో డిజిటల్ సర్వీసెస్ ప్రవేశపెట్టే ఎన్నో కంపెనీలు ఉండగా ఒకే దగ్గర అన్ని రకాల సేవలు అందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఎయిమ్స్ డిప్యూటి సూపరిడెంట్ డా.యదుకుల్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో డిజిటలైజేషన్ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరికి హెల్త్ ఐడి ఉండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఎబిడిఎమ్ చర్యలు, డిజిటల్ ఐడి ఉండడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఐఐహెచ్‌పి అధ్యక్షుడు డా.ఎం.ఎన్.రాజు మాట్లాడుతూ నేటి అర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ కాలంలో మార్పుతోపాటు మార్పు అందుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్జెనిక్స్ సిఈవో వినోద్, సోమసుందర్‌శర్మ, వహ్నిజా గ్లోబల్ లైఫ్ సైన్సస్ కంపెనీ అధినేత డా.ఐ.ప్రియదర్శిని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు రెడ్డి సంఘం నేతలు చేయూత

**ఉప్పల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** స్వర్గీయ కెప్టెన్ వీరరాజిరెడ్డి జయంతి సందర్భంగా రామంతాపూర్ రెడ్డి సంఘం భవనంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామంతాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు పసుల ప్రభాకర్‌రెడ్డి, తడిసిన సురేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కాంతాల నారాయణరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రమీలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తమ వంతు చేయూత అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. సమాజానికి తమ వంతు సలహకారం అందించేందుకు తన వంతు పాటుపడుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నేతలు రావి నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

లెనోవా నీలిమ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఓ యువకుడు అనుమానాస్పద స్థితిల మృతి చెందిన సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌టీ కాలనీకి చెందిన అఫ్నాన్ బిన్ హుస్సేన్ (20) జ్వరంతో శుక్రవారం నాడు సనత్‌నగర్‌లోని లెనోవా నీలిమా ఆసుపత్రిలో చేరాడు. శనివారం రాత్రి 9 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కాగా వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని బంధువులు ఆందోళన చెంది సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.

## కేదారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

కార్మికుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి గంజి కేదారి ఎంతో కృషి చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సనత్‌నగర్‌లోని నెహ్రూనగర్ అధ్యక్షులు గంజి కేదారి శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం సనత్‌నగర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి కేదారి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిఏపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా, కాలనీ అధ్యక్షుడిగా, పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**సంజీవ్‌రెడ్డి నగర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

మృతుని కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు. సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టికి చెందిన హుస్సేన్ కుమారుడు అఫ్నాన్ (20) శనివారం సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకునన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ వారి నివాసానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ కుమారుడు జ్వరంతో బాధపడుతుంటే స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లామని అఫ్నాన్ తండ్రి హుస్సేన్, ఇతర కుటుంబ సభ్యులు వివరించారు. చికిత్స ప్రారంభించిన కొద్దిసేపటికే మరణించారని తెలిపారు. తమ కుమారుడికి అందించిన వైద్యం, మృతిపై అనుమానాలు ఉన్నాయని వారు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సనత్‌నగర్ సిఐతో ఫోన్‌లో మాట్లాడి పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కొలన్ బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, రాజేస్, ఖలీల్, నోమాన్, జమీర్‌లు పాల్గొన్నారు.

## నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

### రాష్ట్ర ముదిరాజ్ హక్కుల సాధన సమితి అధ్యక్షులు : శ్రీనివాస్

**బెజ్జంకి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని చేపల పెంపకందారుడు అక్కరవేణి పోచయ్యకు చెందిన చేపల చెరువులో విషపూరితమైన మందులు కలిపి నష్టం కలిగించే వారిని పోలీసులు గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముదిరాజ్ హక్కుల సాధన సమితి అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు బాధితుడు అక్కవరేణి పోచయ్యను పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ముదిరాజ్ సంపదలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చేపల మృతిపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను శిక్షించాలన్నారు. ఆయన వెంట రావుల మొండయ్య, అన్నాడి సత్యనారాయణరెడ్డి, మల్లేశంగౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

